ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.6 | కనిష్ఠం 27.5
కామారెడ్డి
జిల్లా వార్తలు
3
సోమవారం 19 మే 2025



నేడు కామారెడ్డిలో తిరంగ్ యాత్ర

కామారెడ్డి టౌన్, మే 18(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా బీజేపీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఆపరేషన్ సిందూర్ విజయం, త్రివిధ దళాలకు వందనం చెబుతూ సోమవారం తిరంగ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ నేతలు ఆదివారం తెలిపారు. ఈ తిరంగ్ యాత్ర కామారెడ్డి పట్టణంలోని గాంధీగంజ్ నుంచి సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ యాత్రకు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.



తుది దశకు.. ధాన్యం కొనుగోళ్లు!

- జిల్లాలో ఇప్పటి వరకు 3.41 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- మరో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం
- ఇప్పటికే 254 కొనుగోలు కేంద్రాల మూసివేత
- రూ.719 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోళ్లు
- ఇందులో రైతులకు రూ.672 కోట్లు ఖాతాలో జమ
- 19 వేల మంది రైతుల నుంచి 1.67 మెట్రిక్ టన్నుల సన్నాల కొనుగోలు

కామారెడ్డి, మే 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వం చేపట్టగా చెదురుమదురు ఘటనల మధ్య కొనసాగుతూ వచ్చింది. జిల్లాలో నెల రోజుల నుంచి రైతుల వద్ద ధాన్యం సేకరణ చేపట్టారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల దాదాపు తుది దశకు చేరుకుందని సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగి సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ సీజన్‌లో వరి పంటకు తెగుళ్ల సోకడంతో దిగుబడులు తగ్గాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. ఇలా జిల్లా వ్యాప్తంగా 64,413 మంది రైతుల నుంచి 3,41,474 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మరో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

3.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలోని యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల కోసం 446 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత నెల రోజుల నుంచి ధాన్యం కొనుగోళ్ల చేపడుతూ వస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 64,413 మంది రైతుల నుంచి 3,41,474 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వరి ధాన్యానికి రూ.500లు బోనస్ వానాకాలం నుంచి అమలు చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సన్నాలు, దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించారు. దీంతో పాటు మహిళ సంఘాలతో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోలు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఇప్పటికే 254 కొనుగోలు కేంద్రాలను మూసి వేశారు.

నియోజకవర్గాల వారీగా కొనుగోళ్ల ఇలా..

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల దాదాపు పూర్తి కావస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం సేకరించారు. చిన్నచిన్న సమస్యలు ఒడిదుడుకుల మధ్య కొనుగోళ్ల కొనసాగాయి. జిల్లాలో నియోజకవర్గాల వారీగా ధాన్యం కొనుగోళ్ల ఇలా ఉన్నాయి. కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో 69,269 మెట్రిక్ టన్నులు, ఎల్లారెడ్డిలో 1,05,811 మెట్రిక్ టన్నులు, బాన్సువాడలో 96,474 మెట్రిక్ టన్నులు, జుక్కల్‌లో 69,269 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

రూ.719 కోట్ల విలువ చేసే ధాన్యం సేకరణ

జిల్లా వ్యాప్తంగా 64,413 మంది రైతుల నుంచి 3,41,474 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేపట్టారు. వీటి విలువ రూ.719 కోట్లు ఇందులో ఇప్పటి వరకు 2.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు. 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన ట్రక్‌షీట్లను జనరేట్ చేశారు. 3.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లకు తరలించారు. ఇప్పటి వరకు 3.32 లక్షల మెట్రిక్ టన్నులకు సంబంధించి 46,126 మంది రైతుల ఖాతాలో రూ.672 కోట్ల ధాన్యం డబ్బులను జమ చేశారు.

పెండింగ్‌లో బోనస్ డబ్బులు

రాష్ట్ర ప్రభుత్వం గత వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో సన్న రకం వరికి క్వింటాల్‌కు రూ.500ల బోనస్ అమలు చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లను వేర్వేరుగా చేపట్టారు. సన్న రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు సుమారు 60కి పైగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో 19,609 మంది రైతుల నుంచి రూ.86.77 కోట్ల విలువ చేసే 1,67,918 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే మద్దతు ధర ధాన్యం డబ్బులను ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తోంది. కానీ బోనస్ డబ్బులను మాత్రం పెండింగ్‌లోనే ఉంచింది. బోనస్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

వ్యవసాయంలో యాంత్రీకరణ

- కూలీల కొరతతో యంత్రాలపై ఆధారపడుతున్న రైతులు
- సమయం, ఖర్చు ఆదా
- దున్నడం మొదలు కోతల వరకు యంత్రాలపైనే రైతుల మొగ్గు



5

ఉపాధి పని వేళల్లో మార్పు

- ఎండలతో ఉపాధి కూలీలకు వెసులుబాటు
- ఉమ్మడి మద్నూర్ మండలంలో 15,210 జాబ్ కార్డులు



5

మీ బ్యాంకు ఖాతాలో రూ.456 ఉంచుకోండి

- మీ బ్యాంకు ఖాతాలో రూ.456 ఉన్నాయా?
- లేకపోతే వెంటనే జమ చేసుకోండి
- మే 31లోగా మీ ఖాతాల్లో నుంచి రూ.456 డెబిట్ అవుతుంది



5

దోస్త్ పిలుస్తోంది



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

- ఆన్‌లైన్ డిగ్రీ అడ్మిషన్లు షురూ
- మొదటి దశ కేటాయింపులు మే 29న
- ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య
- ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- జిల్లాలో మొత్తం 7 ప్రభుత్వ కళాశాలలు

కామారెడ్డి టౌన్, మే 18(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి దోస్త్ ద్వారా డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జిల్లాలోని కళాశాలల్లో ప్రచార సందడి నెలకొంది. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదలైన నేపథ్యంలో విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. కాగా జిల్లాలో మొత్తం 6 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇందులో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిచ్కుంద డిగ్రీకళాశాల, బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ అటానమస్ కళాశాలలతో పాటు తెలంగాణ యూనివర్సిటీ గుర్తింపు పొందిన ఎల్లారెడ్డి, మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, కామారెడ్డి టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ(ఉమెన్) డిగ్రీ కళాశాల, కామారెడ్డి టీటీడబ్ల్యుఆర్‌డీసీ(మెన్) డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.

ప్రభుత్వ కళాశాలల్లో చేరితే..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అలాగే కమిషనర్ ద్వారా నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాల్లో పీజీ సీటు పొందిన వారికి రూ.50 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఓవరల్ డెవలప్‌మెంట్‌కు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, డబ్ల్యుఈసీ వంటి విభాగాల్లో మెలకువలు నేర్పిస్తారు. టాస్క్ ద్వారా ఉద్యోగ అర్హతలు పొందడానికి కమ్యూనికేషన్స్‌స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు.

దోస్త్ ప్రవేశాలు ఇలా..

దోస్త్ మొదటి దశ ఆన్‌లైన్‌లో ఈనెల 21 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈనెల 10 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్‌లు ఇవ్వాలి. మే 28తో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా 29న సీట్ల కేటాయింపు ఉంటుంది. 30 నుంచి జూలై 6వ తేదీ వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. రెండో విడతలో మే 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్, జూన్ 13న సీట్ల కేటాయింపు, 18 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మూడో విడతలో జూన్ 13 నుంచి 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 23న సీట్ల కేటాయింపు, 28 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ నెలాఖరు వరకు అడ్మిషన్లు పూర్తి చేసి 30 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభం కానున్నాయి.

ఉన్నత శిఖరాలకు చేర్చిన కామారెడ్డి ప్రభుత్వ కళాశాల

ఎన్నో ఏళ్లుగా తన ఒడిలో చేరిన విద్యార్థులలో 60 వేలకు పైగా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన కామారెడ్డి కళాశాల మరికొందరిని తన ఒడిలో చేర్చుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే న్యాక్ గుర్తింపుతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ కళాశాలలో మొత్తం 1030 సీట్లు ఉన్నాయి. బీఏ - హెచ్‌ఈపీ (తె.మీ/ఇ.మీ), ఈపీపీ(తె.మీ/ ఇ.మీ), ఈపీసీఏ, హెచ్‌ఈసీఏ (ఇ.మీ), బీకాం- కంప్యూటర్ అప్లికేషన్స్ (ఇ.మీ), బీఎస్‌సీ (లైఫ్ సైన్స్)- బీజడ్‌సీ, బీఎఫ్‌సీ, జడ్ఎఫ్‌సీ, బీసీసీఎస్, బీటీబీసీ, ఏఎన్‌జడ్‌సీ, బీఏఎన్‌సీ, బయోటెక్, బీఎస్‌సీ (ఫిజికల్ సైన్స్)- ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఈసీ, ఎంఈసీఎస్ తదితర కోర్సులు ఉన్నాయి. వీటితో పాటు కళాశాలకు బాల బాలికలకు వేర్వేరుగా హాస్టల్ వసతిని కల్పించారు. విశాలమైన వాతావరణంతో పాటు అత్యుత్తమమైన కోర్సులు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.



భిక్కనూరు వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ధాన్యం కాంట అయిన వెంటనే మిల్లులకు తరలించాలి

- జిల్లా సహకార అధికారి రామ్మోహన్

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంట అయిన వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ అన్నారు. ఆదివారం భిక్కనూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీవోతో పాటుగా జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, డీసీఎస్‌వో మల్లిఖార్జున్, డీఎం రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, ఏఈవో వినోద్, విండో సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామిక.. ప్రగతి ఏదీ?

- పరిశ్రమలు తరలిరాలే.. ఉపాధి దొరకలే..
- పారిశ్రామికంగా జిల్లా వెనుకంజ
- గత ప్రభుత్వంలో అన్నీ హామీలకే పరిమితం
- జుక్కల్ నియోజకవర్గానికి కలగానే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ
- ప్రతిపాదనకే పరిమితమైన తోళ్ల పరిశ్రమ
- లింగంపల్లిలో కొనసాగుతునే ఉన్న జ్యూట్ బ్యాగుల పరిశ్రమ
- కలగానే జంగంపల్లిలో పారిశ్రామిక కారిడార్



అడ్లూర్ ఎల్లారెడ్డి వద్ద గల షుగర్ ఫ్యాక్టరీ

కామారెడ్డి, మే 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు జాతీయ రహదారులతో పాటు రైల్వే మార్గం, నీటి ప్రాజెక్టులు, ఆయా ఖనిజ సంపద, అనుకూలమైన భూములు ఉన్నప్పటికీ పరిశ్రమలు జిల్లాకు తరలిరావడం లేదు. జిల్లాలో రైస్‌మిల్లులు, రెండు షుగర్ ఫ్యాక్టరీలు, ఫార్మా కంపెనీలు తప్ప పెద్దగా చెప్పుకోదగిన పరిశ్రమలు లేవు. కామారెడ్డి జిల్లాను పారిశ్రామిక కారిడర్‌గా మార్చుతామని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామని తోలు పరిశ్రమ, జ్యూట్ బ్యాగుల ఇండస్ట్రీ, ఫార్మా లాంటి కంపెనీలను తీసుకోస్తామని గత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎన్నో హామీలు కురిపించి యువతి, యువకుల్లో, నిరుద్యోగుల్లో ఆశలు నింపారు. కానీ ఇప్పటి వరకు ఇందులో ఏ ఒక్క పరిశ్రమ కూడా జిల్లాకు తరలిరాకపోవడంతో యువతకు నిరాశే మిగిలింది. జీవనోపాధి, ఆరోగ్యం, విద్య, ఉపాధి అంశాలను పరిగణలోకి తీసుకుని గత ఐదేళ్లగా వెల్లడిస్తున్న నివేదికల్లో జిల్లా పారిశ్రామిక రంగంలోనూ ఉపాధిలోనూ వెనుకబడే ఉంటుంది. ముఖ్యంగా పారిశ్రామికంగా అడుగులు ముందుకు పడడం లేదు. దీంతో ఉపాధి ఉద్యోగాల కోసం జిల్లాకు చెందిన వేలాది మంది యువతి, యువకులకు నిరీక్షణ తప్పడం లేదు.

హామీకే పరిమితమైన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

జుక్కల్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని 2018లోనే మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ హామీ ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ధాన్యం ఉత్పత్తిలో జిల్లా ఏటా రాష్ట్రస్థాయిలో నాలుగైదు స్థానాల్లో నిలుస్తోంది. ఇటీవల కాలంలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. దీనికి తోడు సోయా, జొన్న, మొక్కజొన్న, కందులు, మినుములు, పెసర్లు లాంటి పప్పు దినుసు పంటల విస్తీర్ణం కూడా జుక్కల్ నియోజకవర్గంలో ఎక్కువగానే ఉంటుంది. ఈ ప్రాంతంలో సోయా, పప్పు దినుసుల ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో జాతీయ రహదారి 161 అందుబాటులోకి వచ్చింది. అటు మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు రాష్ట్ర రాజధానికి రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి. తాగు, సాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జుక్కల్ నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నా ఆ దిశగా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు. ప్రస్తుత ప్రభుత్వమైన ఆ దిశగా చర్యలు చేపట్టాలని యువతి, యువకులను నుంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డిలోనూ అనువైన పరిస్థితులు ఉన్నాయి. ఈ దిశగా అడుగులుపడితే కామారెడ్డి జిల్లా ఆహార పరిశ్రమల హబ్‌గా మారే అవకాశం ఉంటుంది.

ప్రతిపాదనకే పరిమితమైన తోళ్ల పరిశ్రమ

ఎల్లారెడ్డి శివారులో తోళ్ల పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదన చాలా రోజులుగా ఉంది. ఇది అందుబాటులోకి వస్తే వందలాది మందికి ఉపాధి లభిస్తోంది. గతంలో మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర మంత్రిని సైతం కలిశారు. రూ.270 కోట్ల ఆదాయం అంచనాతో ప్రతిపాదనలు సమర్పించారు. 57 ఎకరాల్లో పెట్టనున్నట్లు వెల్లడించారు. కేంద్రం నుంచి నిధులు రాకపోవడంతో ఈ పరిశ్రమకు ముందడుగు పడలేదు. సదాశివనగర్ మండలం లింగంపల్లి శివారులో ఆహార శుద్ధి పరిశ్రమల పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం 675 ఎకరాలను కేటాయించింది. ఆయా భూములను అభివృద్ధి చేసేందుకు గాను టెండర్లు పిలిచారు. ఈ ప్రాంతంలో రూపాయలు 254 కోట్లతో జ్యూట్ బ్యాగ్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ఓ ప్రైవేట్ కంపెనీ సైతం ముందుకొచ్చింది. భూ సేకరణ విషయంలో బాధితులకు, ప్రభుత్వానికి మధ్య వివాదం తలెత్తడంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. చివరకు భూ బాధితులకు వేరే చోట భూములు కేటాయించినట్లు సమాచారం. దీంతో వివాదం సదుమణిగినా జూట్ బ్యాగుల పరిశ్రమ పనులు గత రెండేళ్లగా నత్తనడకన కొనసాగుతునే ఉన్నాయి. ఈ జూట్ బ్యాగుల పరిశ్రమ అందుబాటులోకి వస్తే యువతకు ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి.

పారిశ్రామిక కారిడార్ ఉత్తదేనా?

కామారెడ్డి డివిజన్ పరిధిలో 44వ జాతీయ రహదారి వెంట ఇప్పటికే పలు ఫార్మా కంపెనీలతో పాటు చక్కెర, రైస్‌మిల్లులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో కామారెడ్డికి మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసి పారిశ్రామిక కారిడార్‌గా మార్చుతామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి భిక్కనూరు మండలంలోని జంగంపల్లిలో 115 ఎకరాల భూమిని కేటాయించారు. కామారెడ్డిలో ఆటో నగర్ కోసం 50 ఎకరాలు, బాన్సువాడలో ఆటోనగర్ కోసం 50 ఎకరాలు, నిజాం సాగర్ మండలం అచ్చంపేటలో 500 ఎకరాలు పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించారు. పరిశ్రమల ఏర్పాటుకు భూమిని కేటాయిస్తూ ప్రతిపాదనలు చేశారే తప్ప సర్వేలు మాత్రం ముందుకు జరగలేదు. దీంతో ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు కూడా ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో ప్రధానంగా రైస్‌మిల్లులతో పాటు రెండు చక్కెర కర్మాగారాలు ఉన్నాయి. ఎక్కువగా వరి సాగు ఉంటుంది. అయితే నూకలతో ఇథనల్ తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తే ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే జిల్లాలో రెండు షుగర్ ఫ్యాక్టరీల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఇథనల్ కర్మాగారాల నుంచి ఏటా 45 వేల లీటర్లు ఉత్పత్తి చేస్తున్నారు. ఇదేవిధంగా నూకల నుంచి తయారు చేసే పరిశ్రమలను స్థాపిస్తే రైతులతో పాటు నిరుద్యోగ యువతకు ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆయా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతి, యువకులతో పాటు స్థానికంగా ఉండే ప్రజలకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి.

ఘనంగా మరియమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



నందిగామలో ప్రతిష్ఠించిన మరియమ్మ దేవత మూర్తి విగ్రహం

నవీపేట,మే18(ఆంధ్రజ్యోతి):మండలంలోని నందిగామలో నూతనంగా నిర్మించిన మరియమ్మ ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక రథంలో ఉంచి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మంగళహారతులతో మహిళలుశోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, యజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ బుజ్జన్న, రాము, లింగారావు, నాగన్న, గంగాధర్, సాయిలు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా ఐదు చేతుల పోచమ్మ ప్రతిష్ఠాపన

మండలంలోని నందిగామలో ఆదివారం ఐదు చేతుల పోచమ్మ దేవత మూర్తుల ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



నందిగామలో యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తున్నా ఊపందుకోని నిర్మాణాలు

● పైలట్ గ్రామానికి మంజూరైనవి 108 కాగా పనులు ప్రారంభించినవి 10 ఇళ్లు ● మండలానికి మొదటి విడతలో మంజూరైన ఇళ్లు



చిన్నవాల్గోట్‌లో ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ (ఫైల్)



చిన్నావాల్గోట్‌లో బేస్‌మిట్ వరకు నిర్మాణమయిన ఇళ్లు

సిరికొండ మే 18 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిరికొండ మండలానికి 330 ఇళ్లను లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసింది. మండలంలో పైలట్ గ్రామంగా ఎంపికైన చిన్నావాల్గోట్ గ్రామానికి 108కి మందికి ఇళ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఎంపిక చేసింది. పైలట్ గ్రామంలో పథకం ప్రారంభమయి నెల రోజులు గడిచి పోయిన నేటికి వేగవంతం కావడం లేదు.గ్రామీణ ప్రాంత ప్రజలకు పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ ఒక్క ఇళ్ల నిర్మించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజల్లో ముఖ్యంగా పేద ప్రజల్లో తీవ్ర నిరాశ నిస్పృహ గూడుకట్టుకుంది. డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఇస్తామని చెప్పిన బీఆర్ఎస్ నేతలు, ప్రభుత్వ పెద్దలు గ్రామీణ ప్రజలను పూర్తిగా విస్మరించిన నేపధ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం ఇందిరమ్మ పథకం పేరుతో స్థలమున్న పేదల ందరికి ఐదులక్షలతో ఇంటిని నిర్మించి ఇస్తామని చెప్పడంతో ప్రజలు సంబరపడ్డారు. ఆర్థికంగా ఇబ్బందుల ఉన్న లబ్ధిదారులు ఐకెపి సంఘాల నుండి రూ.లక్షా రుణం తీసుకోవచ్చని కూడ అధికారులు చెపుతున్నారు. చిన్నావాల్గోట్ గ్రామంలో ఏప్రిల్ 12న ఇళ్ల నిర్మాణానికి అధికారులు ముగ్గులు పోయడం ప్రారంభించారు. గ్రామంలో 38 మంది ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు పోయగా పది మంది మాత్రం బేస్‌మిట్ వరకు నిర్మించు కున్నారు.బేస్‌మిట్ బిల్లుల కోసం అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. గ్రామానికి 108 ఇళ్లు మంజూరు కాగా 18 మందికి ఇంటి స్థలం లేక పోవడంతో 38 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. మరో 52 మంది నిర్మించుకోవడానికి ఆసక్తిని కనబరుచడం లేదా లేక మరేదైన కారణం చేత పనులు ప్రారంభించడం లేదని ఇతమిద్దంగా తెలియడం లేదు. ఏప్రిల్ 12న జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గ్రామంలో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి వేగం వంతం చేయాలని ఎంపీడీవో, గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.అయిన పనుల్లో వేగవంతం కనిపించడం లేదని అధికారులు నిట్టూర్చుతున్నారు. ప్రతీ రోజు పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులను ఇళ్ల నిర్మాణంపై ప్రోత్సాహిస్తున్నరు. మండల స్థాయి అధికారులు, గృహనిర్మాణ శాఖ అధికారులు కూడ లబ్దిదారులను నిర్మించుకోవాలని కోరుతునాన్నరు. మండలంలో మరో రెండువందల పది మందికి ఇళ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు వచ్చాయి. శుక్రవారం నుండి గ్రామాల్లో ముగ్గులు పోస్తు ఇళ్లను నిర్మంచు కోవాలని అధికారులు, కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. మండలంలో నిన్నటివరకు 58 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు మార్కౌటింగ్ ఇచ్చి ముగ్గులు పోశారని ఎంపీడీవో కె.ఆర్.మనో హర్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.తీర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుంటే ఉత్సాహంగా నిర్మించుకోవాల్సిన లబ్ధిదారులు వెనక ముందు ఆలోచనల్లో మునిగి పోయారు. బేస్‌మిట్ నిర్మాణం కోసం ఆర్థికంగా ఇబ్బంది ఉంటే ఐకెపి మహిళ సంఘాల నుంచి లక్షా రూపాయల వరకు రుణాలు తీసుకుని పనులు చేసుకోవచ్చని ప్రభుత్వం చెపుతుంది.అయిన లబ్ధిదారుల్లో కదలిక కనిపించడం లేదు. అధికారులు కూడ లబ్ధిదారులకు విడమరిచి చెపుతున్నా వారిలో స్పందన కనిపించడం లేదు. ఇంటి నిర్మాణ స్థలం విషయంలో కూడ లబ్దిదారులు ఆసక్తిని చూపించడం లేదని పలువురు చెపుతున్నారు. ఇంటి స్థల సైజు విషయంలో కూడ లబ్ధిదారుల్లో అపోహాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ఇంటి నిర్మాణా నికి లబ్ధిదారులు ముందుకు రావాలని అధికారులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



ఆర్మూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న వినయ్ రెడ్డి

ఆర్మూర్ రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం మిర్ధపల్లి గ్రామానికి చెందిన సుగుణ బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆదివారం ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అందజేశారు. ఇటీవల సుగుణ అనారోగ్యంతో బాధ పడుతూ ఆస్పత్రి ఆపరేషన్ చేయించుకున్నారు. ఖర్చుల నిమిత్తం రూ.36వేల చెక్కును పంపిణి చేశారు. అదే విధంగా గుత్ప గ్రామానికి చెందిన పర్శ జ్యోతి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం 20వేల చెక్కును వినయ్ రెడ్డి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తధితరులు ఉన్నారు.

వేద అధ్యయానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌కల్చరల్, మే 18(ఆంధ్రజ్యోతి):తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో నడుస్తున్న వేద విద్య అభ్యాసంకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు వేద విద్య నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వేదం నేర్చుకునే ఆసక్తిగల బ్రాహ్మణులు దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. విద్యార్థుల పేరిట 3లక్షల రూపాయలు డిపాజిట్ చేసి కోర్సు పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్‌తో పాటు డిపాజిట్ చేసిన మొత్తం వడ్డీతో కలిపి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వేదఅధ్యయనంలో ఋుద్వేగం, శుక్ల యజుర్వే దం, కృష్ణ యజుర్వేదం, సామవేదం 12 సంవత్సరాలు కోర్సు ఉంటుందని అన్నారు. అదే విధంగా అధర్వన వేదం 7 సంవత్సరాలు కోర్సు ఉంటుందని తెలిపారు.విద్యార్థులకు 4వ తరగతి నుండే వేద అధ్యయనం చేయడం శ్రే ష్టం అని పండితులు తెలపడంతో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని అన్నారు. భోజన సదుపాయం అందించడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు 7760605414కు సంప్రదించాలని సూచించారు.

చురుకుగా ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనులు



ఎల్లమ్మ మందిరానికి స్లాబ్ వేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,మే18(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో ఎల్లమ్మ మందిర నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 2లక్షల రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో ఎల్లమ్మ మందిర నిర్మాణం జోరుగా కొనసాగుతుందని ఆదివారం స్లాబ్ కార్యక్రమం ఉండడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం ఊట్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఎల్లమ్మమందిరం స్లాబ్ నిర్మాణ పనులు కొనసాగాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని అభినందించారు. తమ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎల్లమ్మ మందిరం నూతనంగా కట్టాలనే కలగా ఉండిపోయిందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 2లక్షల రూపాయలు మంజూరు చేయడంతో గుడి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఏరాజ్‌పల్లి సంజీవ్ రెడ్డి, టప్పా సాయిలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భళా.. ఆరోగ్య మహిళ

● మహిళలకు ప్రయోజనకరంగా మారిన కార్యక్రమం
● ప్రస్తుతం 12 ఆరోగ్య కేంద్రాల్లో అమలు
● పలు రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు, చికిత్స



ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



పరీక్షల కోసం బారులు తీరిన మహిళలు

బోధన్‌రూరల్,మే18(ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య సమస్యలు పరిష్కరించి వారికి తగిన సలహాలు, సూచనలు అందించేందుకు వీలుగా గత యేడాది మార్చి 8 మహిళ దినోత్సవం రోజున ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించింది. జిల్లా, బోధన్ డివిజన్ పరిధిలోని 12ప్రాథమిక కేంద్రాలను ఎంపిక చేసి అక్కడ ప్రత్యేకంగా మహిళ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతి మంగళవారం ఇక్కడ మహిళలు తమ ఆరోగ్య స్థితిగతులను పరీక్షించుకోవచ్చు. యేడాది క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలను ఇస్తుంది. జిల్లా, బోధన్ డివిజన్ మహిళ ఆరోగ్య చికిత్స పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచింది డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సమత తెలిపారు. మహిళల్లో అనేక రకాలైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి అందుబాటులోకి తీసుకువచ్చింది ఈ పథకం.

● అనేక రకాల పరీక్షలు

మహిళలకు సంబంధించి ఆరోగ్య సమస్యలు ఎన్నో ఉంటాయి. వయసు ఆధారంగా ఇవి వస్తుంటాయి. చాలా మంది అనుమానాలు, అపోహలతో వాటిని నిర్లక్ష్యం చేస్తూ పరిస్థితిని తీవ్రం చేసుకుంటున్నారు. మహిళ క్లినిక్‌లకు వెళితే అక్కడ అంత మహిళ సిబ్బంది ఉండడం వలన ఎలాంటి సందేహాలు లేకుండా తమ ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్లవచ్చు. పరీక్షలు చేయించుకుని సమస్యలను నిర్ధారణ చేసుకోవచ్చు. వారికి మెరుగైన వైద్యం సిఫారసు చేయవచ్చు. క్లినిక్‌లో అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, థైరాయిడ్ పరీక్ష సూక్ష్మపోషక లోపాలను గుర్తిస్తారు. ఓరల్ సర్వికల్, రొమ్ము క్యాన్సర్ తెలుసుకునేందుకు స్క్రీనింగ్ నిర్వహిస్తారు. అయోడిన్, యాసిడ్, ఐరన్ లోపం, విటమిన్ బీ12 పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నారు. మూత్రకోశ సంబంధిత ఇన్‌ఫెక్షన్లు, పెల్విన్ ఇంట్రమెంటరీ వ్యాధుల పరీక్ష మనోపాత్ దశకుసంబంధిత పరీక్షలు హర్మోన్‌డిస్టేట్‌మెంట్ థెరపీ ఉంటుందన్నారు.నెలసరి సమస్యలు, లైగింక అంటువ్యాధుల సమస్యలు,బరువు నియంత్రణవంటి అంశాలను ఇక్కడ మహిళలకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు.ఆరోగ్య కౌన్సిలింగ్ ప్రతి మంగళవారం ఉంటుందన్నారు.అవసరమైన మందులను కూడా ఉచితంగానే అందజేస్తారు. ఇక్కడ వైద్య సదుపాయలు అందుబాటులో లేకుంటే ఆధునిక ఆసుపత్రులకు సిఫారసు చేస్తుంటారు.

● ప్రచార లోపం అధిగమిస్తే..

మహిళలు ఆరోగ్య దృష్ట్యా ఇది మంచి కార్యక్రమం అయిన క్షేత్రస్థాయిలో కావాల్సినంత ప్రచారం రాకపోవడం లోటుగా మారుతుంది. ఆరోగ్య కేంద్రం చుట్టు పక్కల ఉన్న వారు ఆశ కార్యకర్తల ప్రోద్బలంతో వచ్చే వారు. ఇతరులకు దీనిపై పూర్తి అవగాహన ఏర్పడడం లేదు. ప్రజల్లో చైతన్యం పెరిగితే మరింత ఎక్కువ మంది మహిళలు ఈ సేవలను వినియోగించుకునే ఆస్కారం ఉంటుంది.

● మహిళలు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ సమత

మహిళల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమం ఇది. కొందరు కొన్ని రకాల అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారు. నిజానికి ప్రధాన సమస్యలు ప్రాథమిక దశలోనే గుర్తిస్తేనే చికిత్స సులభంగా ఉంటుంది. తద్వారా దాని నివారణకు అపార శాంతం ఉంటుంది. బోధన్ డివిజన్ పరిధిలో ఎంపిక చేసిన పీహెచ్‌సీ, యూపీహెచ్‌లో అందుబాటులో ఉన్న సేవలను మహిళలు వినియోగించుకోవాలి.

సార్వత్రిక సమ్మె జూలై 9వ తేదీకి వాయిదా



రుద్రూరులో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు నన్నేసాబ్

కోటగిరి,మే18(ఆంధ్రజ్యోతి): కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అనివార్యాల కారణాలతో జూలై 9వ తేదికి వాయిదా పడిందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. రుద్రూరు మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈ నెల 20వ తేదిన సార్వత్రిక సమ్మె తలపెట్టామన్నారు. అనివార్యాల కారణాలతో సమ్మె వాయిదా పడిందని వివిధ రూపాల్లో ఎక్కడికక్కడే నిరసనలు చేపట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ రఫీక్, రవీందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిచెట్టుపై పిడుగు పాటు



కొబ్బరి చెట్టుపై పడిన పిడుగు

కోటగిరి,మే18(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని హంగర్గ శివారులో శనివారం రాత్రి కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. రాత్రి ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. పంట పొలాల్లో కొబ్బరి చెట్టుపై పిడుగు పడి చెట్టుపై ఉన్న మట్టాలు కాలిపోయాయి. పిడుగు పడిన సమయంలో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని గ్రామస్థులు తెలిపారు.

సాలూరాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సాలూర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

బోధన్‌రూరల్,మే18(ఆంధ్రజ్యోతి): సాలూర ప్రభుత్వ పాఠశాలలో 21ఏళ్ల తర్వాత పదవ తరగతి విద్యార్థులు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2003-04 పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 21ఏళ్ల తర్వాత మళ్లీ ఒక చోటుకు చేరి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ జీవితాలను విద్యతో ఉన్నతంగా మలిచిన ఉపాధ్యాయులు జేపీసీ గోపాల్ రెడ్డి, మనోహర్ సార్‌లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంఈవో రాజీ మంజూష పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల ఉత్సాహంగా చూస్తుంటే కాలం నిలిచిపోయిందన్న భావన కనిపిస్తుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం విద్యార్థుల మధ్య బంధాలను మరింత బలపర్చడమే కాక పాఠశాలల అభివృద్ధి కృషి చేయాలనే సంకల్పాన్ని కలిగించింది. గురువుల ఆశీస్సు విద్యార్థుల విజయానికి ఆద్యంతం ఆయన సందేశంతో ఈ సమావేశం అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాలతో ప్రమాదాలకు అవకాశం

● ఊక లారీతో వెనుక వాహనదారులకు ఇబ్బందులు



రహదారిపై ఊక లారీ ప్రయాణిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,మే9(ఆంధ్రజ్యోతి): మహరాష్ట్ర నుండి సాలూర మీదుగా బోధన్ పట్టణం వైపు సాలూర క్యాంప్, నాగన్‌పల్లి, వివిధ గ్రామాల మీదుగా ఊక లారీ రావడంతో ఊక లారీ వెనుక ఉన్న వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఊక లారీని లారీ సమానంతో కాకుండా వెనుక, రెండు వైపులా సంచుల నింపేసి అలాగే ప్రయాణించడంతో ఊక లారీ ప్రయాణం వెనుక ఉన్న వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాగన్‌పల్లి రోడ్డు వద్ద ఊక లారీ వెళ్తుంటే ముందు వెనుక రోడ్డు కనిపించకుండా పోయింది. దీనిని బట్టి ఊక లారీని ఏ విధంగా నింపారో అర్థమవుతుంది. పట్టణంలో ఇలా భారీ వాహనాలు ప్రవేశిస్తే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ప్రమాదకరమైన ఊక లారీలను పట్టణంలోకి రానివ్వకుండా, పట్టణ సమీపంలో గ్రామాల్లోకి కూడా రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఊక లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ప్రయాణికులు తమ వాహనాన్ని ఆపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఊక లారీ కొద్ది దూరం ముందుకు సాగిన తర్వాత వాహనదారులు మళ్లీ ప్రయాణం చేయాల్సి వచ్చింది.

దరువెయ్యని 'డప్పు' చప్పుళ్లు

● డీజే, బ్యాండ్ మేళాలతో ఉపాధి కరువు ● వృత్తికి దూరమవుతున్న మాదిగ కళాకారులు
● దిక్కుతోచని స్థితిలో కుటుంబాలు ● పభ్రుత్వమే ఆదుకోవాలని వేడుకోలు



దరువేస్తున్న డప్పు కళాకారులు



అప్పటి మాదిగ కళాకారుల (ఫైల్)

నందిపేట, మే 18 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో దు:ఖాన్ని మరిపించి, శుభకార్యాల్లో ఆనందాన్ని పంచే 'డప్పు' చప్పుళ్లు రోజురోజుకు మూగబోతున్నాయి. గతంలో మనిషి పుట్టుక నుంచి కాటికి వేళ్లే వరకు జీవితమంతా డప్పు దరువుతోనే ముడిపడి ఉండేది. కానీ ఆధుకీకరణ వ్యవస్థలో భాగంగా సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రోజురోజుకు డప్పు కళ అంతరించిపోతోంది. డీజే, బ్యాండ్ మేళాల కారణంగా మాదిగ కళాకారుల జీవనోపాధి కరువైతోంది. దింతో కుటుంబ పోషణ బారంగా మారుతోంది. తరతరాలుగా వస్తున్న వృత్తిని వదులుకొని ప్రత్యామ్నయ మార్గాల వైపు ప్రయాణించాల్సి వస్తోంది.

ఉపాధికి దూరం..


ఒకప్పుడు మారుమూల గ్రామాలు, పట్టణాలు అనేవి తేడా లేకుండా పండుగలు, జాతరలు, భోనాల ఊరేగింపులు జరిగేవి. అంతే కాకుండా పెళ్లిళ్లు, పేరంటాలు, నైవేద్యాలుకు డప్పులు చప్పుళ్ళు తప్పనిసరిగా వినిపించేవి. మాదిగ కళాకారుల డప్పు దరువు లేకుండా అంతిమ యాత్ర కూడా కదిలే ప్రసక్తి లేదు. ఆ డప్పు చప్పుళ్ళు శుభకార్యాల్లో ఆనందాన్ని నింపడమే కాకుండా మరణాంతర కార్యక్రమాలు గంభీరంగా మారేవి. కాని కాలక్రమేణా డీజేలు, బ్యాండ్ మేళాలు రావడంతో డప్పు చప్పుళ్ళు వినిపిం చడం లేదు. ఆ డప్పు చప్పుళ్ళు కాస్త శవయాత్రలకే పరిమితమైనాయి. దిం తో ఉపాధి కరువై మాదిగ కళాకారులు కూలీలుగా మారారు.



నూతనంగా వచ్చిన డీజే

ప్లాస్టిక్ భూతం..

రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ భూతం కుల వృత్తుల పై తీవ్ర ప్రభా వం చూపుతోంది. గతంలో తోళ్ల పరిశ్రమపై ఆధారపడి ఎన్నో కుటుం బాలు జీవనం కొన సాగించేవి. ప్లాస్టిక్ భూతం రంగప్రవేశంతో ఆ కుటుంబాలనిన రోడ్డునపడా యి .ప్రభుత్వం తోళ్ల పరిశ్రమపై శ్రద్ధ చూపకపో వడంతో డప్పు కళాకారులు కనుమరుగైపోతున్నారు.



దండోర వేస్తున్న దృశ్యం

హనుమాన్ ఆలయ ఆవరణలో శ్రమదానం

ఆర్మూర్ రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు హనుమాన్ ఆలయ ఆవరణలో ఆదివారం ఆర్మూర్ మహ త్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఆలయ ఆవరణలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించారు. అంతే కాకుండా ఆలయ ఆవరణ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, సభ్యులు ప్రశా ంత్, సుంకె నిశాంత్, రాకేష్, రాజ్ కుమార్, సాయి కిరణ్, భోజన్న, కాలనీ అధ్యక్షులు వేముల ప్రకాష్, ఆత్మ చరణ్, శ్రీరామోజీ దశరత్, పురుషోత్తం పాల్గొన్నారు.



ఆర్మూర్ హనుమాన్ ఆలయ ఆవరణలో శ్రమదానం చేస్తున్న దృశ్యం

వ్యవసాయంలో యాంత్రీకరణ

• కూలీల కొరతతో యంత్రాలపై ఆధారపడుతున్న రైతులు • వృథాకాని సమయం, ఖర్చు



దమ్ము చేస్తున్న దృశ్యం(ఫైల్)

దోమకొండ, మే 18 (ఆంధ్రజ్యోతి):రైతులు వ్యవసాయ పనుల్లో ఎక్కువగా యంత్రాలపై మొగ్గు చూపుతున్నారు. గతంలో ఎడ్ల బండ్లు, ఎడ్లతో పనులు చేసేవారు. వ్యవసాయ పనులు చేయాలంటే కూలీలు గతంలో ఉదయం నుంచి పోలాల వద్ద పనుల్లో నిమగ్నమై సాయంత్రం చీకటి పడే వరకు పనులు చేస్తుండేవారు. కాని ప్రస్తుత పరిస్థితులు కూలీల కొరత ఏర్పడటం, దానికి తోడు కూలీలు పనులకు వచ్చిన పంటలు కోయడానికి డబ్బులను తీసుకుని పనులు పూర్తి చేస్తున్నారు. కూలీల కొరత ఎర్పడటంతో ఎక్కువ మంది రైతులు తమ పంటలు వేయడానికి ట్రాక్టర్‌లను ఉపయెగిస్తున్నారు. వరి కోతలు కోయడానికి హర్వెస్టర్‌లను ఉపయోగిస్తున్నారు. పొలం దమ్ము చేయాలంటే ఎడ్ల నాగిలితో రోజుకు ఎకరం మాత్రమే అయ్యేది. ట్రాక్టర్‌లు అందుబాటులోకి వచ్చాక 1 గంటకు ఎకరం భూమి దమ్ము పూర్తవడంతో రైతులు యంత్రాలతోనే ఎక్కువగా పనులు చేస్తున్నారు. దీంతో రైతులు కూలీతో చేసే పనిని తక్కువ సమయంలో యంత్రాలతో పూర్తి చేస్తున్నారు. అలాగే బోరుమోటర్‌లను సైతం 200 ఫీట్ల లోపల ఉన్న వాటిని నూతన టెక్నాలజీతో ట్రాక్టర్‌కు బిగించిన యంత్రంతో తీస్తున్నారు. మొత్తానికి రైతులు తమ నాడీ యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు.



చెరకు పంటలో గొరె పడుతున్న రైతు(ఫైల్)

యంత్రాలతో ఎక్కువ పనులు చేస్తున్నాం

రాయపల్లి సురేందర్‌రెడ్డి, రైతు, దోమకొండ



వ్యవసాయ పనులు ఒక్కో సమయంలో కూలీలతో చేయడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అందుకని కొన్ని సమయాల్లో మిషన్‌లతో పనిచేస్తున్నాం. నాకు పదెకారాల భూమి ఉంది. అందులో సంవత్సరంలో రెండు పంటలను వరి నాటుతాను కూలీలతో వరి కోయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. వరి కోత మిషన్‌తో పనులు చాలా సులువుగా అవుతున్నాయి. వరి నాటే మీషన్ అందుబాటులోకి వస్తే తీసుకోవాడానికి సిద్ధంగా ఉన్నాను.

బోనస్ కోసం ఎదురు చూపులు



సన్నరకం వరి కొనుగోలు కేంద్రం (ఫైల్)

ధర్పల్లి, మే 18 (ఆంధ్రజ్యోతి): మండల రైతులు బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపు మండలంలో ఈసారి అత్యధికంగా సన్నరకం వైపు రైతులు మొగ్గు చూపారు. ప్రభుత్వం సన్నరకానికి రూ.500ల బోనస్ ఇస్తుండటంతో రైతులు సన్నరకం వైపు దృష్టి సారించారు. మండలంలో రబీ సీజన్‌లో 18500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇందులో 70 శాతం మేర రైతులు సన్నరకం వడ్లను వేశారు. గత సీజన్‌లో రైతులకు వెంటవెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో బోనస్ జమ చేయగా ప్రస్తుతం బోనస్ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. మండలంలో 9వేల మంది రైతులు ఉండగా ఎక్కువ మొత్తంలో సన్నరకం వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం 40వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించగా ఇందులో 30 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం వరిని రైతులు సాగు చేశారు. ఖరీఫ్ సీజన్ పనులు రెండు వారాల్లో ప్రారంభం కానుండగా ఇప్పటి వరకు బోనస్ రాకపోవడంతో రైతులు బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. బోనస్ విషయమై వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదించగా తమ చేతుల్లో ఏమీ లేదని ప్రభుత్వ ఆదేశాల మేరకే బోనస్ వస్తుందని చెబుతున్నారు. సన్నరకాన్ని రైతులు సాగు చేయాలని అధికారులు సైతం రైతులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో సన్నరకానికి గత సంవత్సరం 120 కోట్లు బోనస్ రూపంలో రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ఖరీఫ్ సీజన్‌లో సన్నరకం పై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. రైతులు ఖరీఫ్‌కు సమాయత్తం అవుతున్నారు. మండలంలోని వివిధ సింగిల్ విండోల ఆధ్వర్యంలో జీలుగ విత్తనాలను శనివారం నుంచి విక్రయాన్ని ప్రారంభించారు. ఒక్కో బస్తాకు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని రైతులకు వరి ధాన్యానికి సంబంధించి డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ చేయగా బోనస్ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. బోనస్ వెంటనే వేయాలని రైతులు కోరుతున్నారు. మండలంలో వరిసాగు కోసం రబీలో రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఒక వైపు గ్రౌండ్ వాటర్ లేకపోవడం మరోవైపు అకాల వర్షాలు ఇంకో వైపు వడగండ్ల వానతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో రైతులు తమ పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. బోనస్ అందిస్తే తమ కష్టాలు కొంతమేర తీరుతా యని రైతులు అంటున్నారు.

ఇప్పటి వరకు బోనస్ రాలేదు..

• ఆర్మూర్ రంజిత్



రబీ సీజన్‌లో రూ.500 బోనస్ వెంటనే జమ చేశారు. సన్నరకం విక్రయించి దాదాపు నెల రోజులకు పైగా అవుతున్నా ఇంతవరకు బోనస్ రాలేదు. నాల్గున్నర ఎకరాల్లో సన్నరకం సాగు చేశా ను. గత రబీలో సైతం సన్నరకం వేయగా బోనస్ తొందరగానే ఖాతాల్లో వేశారు. ప్రభుత్వం బోనస్‌ను వెంటనే చెల్లించి ఆదుకోవాలి.

మీ బ్యాంకు ఖాతాలో రూ.456 ఉంచుకోండి

• లేకపోతే వెంటనే జమ చేసుకోండి

• మే 31లోగా మీ ఖాతాల్లో నుంచి రూ.456 డెబిట్ అవుతుంది

ముప్కాల్, మే 18 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలందరిని బీమా పరిధిలోని తీసుకురావాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలను తీసుకు వచ్చింది. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, పీఎంజేజేబీవై ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, పీఎంఎస్‌బీవై పథకాలను ప్రవేశ పెట్టింది. అయితే ఈ పథకాలను బ్యాంకు ఖాతాల్లో రూ.456 ఉంచుకోవడానికి లింకేంటి అనుకుంటున్నారా చాలా మంది ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పాలసీలు తీసుకున్నారు. బ్యాంకు పొదుపు ఖాతాకు అనుబంధంగా ఈ పాలసీలను తీసుకునేందుకు అటువంటి వాటికే సంబం.ధించి ప్రిమియం డబ్బులు చెల్లించే సమయం వచ్చింది బ్యాంకులు నేరుగా మీ ఖాతా నుంచి మీ ప్రిమియం సొమ్మును డెబిట్ చేసుకుంటాయి. మే 31లోగా ఎప్పుడైనా సరే ప్రీమియన్ని వసూలు చేస్తామని బ్యాంకులు ఇప్పటికే ఖాతారులకు ఎస్ఎంఎస్ ద్వారా సందేశాలు పంపిస్తున్నాయి.

అసలు ఏంటి పథకాలు..

పీఎంజేజేబీవై అనేది ఏడాది లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్ ఈ స్కీమ్ కింద రూ.2లక్షల వరకు బీమా లభిస్తుంది. ప్రతీ ఏడాది దీన్ని రెన్యూవల్ కోసం రూ.436 చెల్లించాలి. 18ఏళ్ల నుంచి 50 ఏళ్ల వరకు కలిగిన వారు ఈ స్కీమ్‌లో చెలించ్చి పాలసీ తీసుకున్న వారు సహజ మరణం సంభవిస్తే మరణిస్తే వారి కుటుంబానికి చెందిన నామినికి రూ.2లక్షల బీమా డబ్బులు లభిస్తాయి. బ్యాంకు అకౌంట్ కలిగిన వారు ఆటో డెవిట్ అవుతాయి. జూన్ 1నుంచి 31 వ తేదీ వరకు ఇన్సూరెన్స్ స్కీమ్ కవరేజీ లభిస్తుంది.

పీఎంఎస్‌బీవై..

ప్రధాని మంత్రి సురక్ష యోజన అనేది యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ అంటే ప్రమాదవశాత్తు పాలసీదారుడు మరణిస్తే వారి కుటుంబానికి రూ.2 లక్షల అందజేస్తారు. అలాగే ప్రమాదంలో అంగవైకల్యం సంబంధిం చిన కూడా పాలసీ డబ్బులు చెల్లిస్తారు. ఈ స్కీమ్‌లో చేరిన వారు ఏడాదికి రూ.20 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకులు మే 25నుంచి 31వ తేద వరకు ప్రతీ ఏడాది ఈ పాలసీ డబ్బులను కట్ చేసుకుంటూ ఉంటాయి. అంటే రెండు స్కీమ్‌కు కలుపుకొని చూస్తే బ్యాంకు అకౌంట్‌లో రూ.456 ఉండాలి. మే 31తేదీ దగ్గరకు వస్తుంది. కాబట్టి మీ ఖాతాల్లో రూ.456ఉంటే ఈ రెండు పాలసీలు మళ్ళీ రెన్యూవల్ అవుతాయి. పెరిగిన ప్రీమియంగా ఈ రెండు పథకాలను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల క్రితం ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం పెంచింది. పీఎంజేజేబీవైకు సంబంధించి ప్రీమియం రూ.330 ఉండగా, దాన్ని రూ.436కు చేసింది. పీఎంఎస్‌బీవై ప్రీమియం రూ.12నుంచి రూ.20 పెరిగింది. ఈ కోత్త రేట్లు 2022 జూన్ 1నుంచి అమలులోకి వచ్చాయి.

ఖాతాలో మినిమం బ్యాలెన్స్ ఉంచుకోవాలి

• పీవీఎస్ రామారావు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రిజినల్ మేనేజర్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారుల తమ పొదుపు ఖాతాలో ఇన్సూరెన్స్ రెన్యూవల్ కోసం 456అదనంగా ఉంచుకొని తమ ప్రీమియం రెన్యూవల్ అయిందో లేదో చూసుకొని రెండు లక్షల ప్రమాదబీమా సహజ మరణ బీమాతో ఆర్థిక భరోసా కలిగి ఉంటుంది.

ఉపాధి పని వేళల్లో మార్పు

• ఎండలతో ఉపాధి కూలీలకు వెసులుబాటు

• ఉమ్మడి మండలంలో 15,210 జాబ్ కార్డులు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

మద్నూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఎండలు అధికంగా కావడంతోజాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు ఇబ్బందులకు కలుగకుండా ఉండేందుకు పని వేళల్లో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరువాత సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు పనులు చేసుకునేలా వెసులుబాటు కల్పించింది. ఈ నెలలో అధిక ఎండల వల్ల కూలీలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో ప్రభుత్వం పని వేళల్లో మార్పు చేసింది. కూలీలకు రోజుకు రూ.307 కూలీ నిర్దేశించారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో 15,210 జాబ్ కార్డులు ఉండగా, యాక్టివేషన్‌లు 6,358 ఉన్నాయి. వాటిలో 1800 మంది కూలీలు పనులు చేస్తున్నారు. డోంగ్లి మండలంలో పొలాలు అధికంగా ఉండటంతో సంవత్సరం పాటు పనులు ఉండటం వల్ల ఉపాధి పనులకు కూలీలు అంతంత మాత్రంగానే వస్తున్నారు. మద్నూర్ మండలంలోని పెద్ద శక్కర్గా, సుల్తాన్‌పేట్ గ్రామాల్లో చెరువుల్లో ఫామ్ ఫండ్స్, ఫార్మేషన్ రోడ్డు తదితర పనులు చురుగ్గా జరుగుతున్నాయి.



తహసీల్దార్ కార్యాలయం ఇదే..



చెట్లను నరికి ప్రహరీ పక్కన పారవేసిన దృశ్యం



కార్యాలయ ముఖ ద్వారం వద్ద పచ్చని చెట్టు నరికి వేసిన దృశ్యం

చెట్లను నరికారు.. పక్కన పారేశారు!

• పచ్చదనాన్ని కాపాడే అధికారులు చెట్లను నరికితే ఎలా!?

నిజాంసాగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): పచ్చదనాన్ని కాపాడే అధికారులే పచ్చదనంతో ఉన్న చెట్లను నరికి పక్కన పారేస్తున్నారు. ఈ పరిస్థితిని చూసి పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముఖద్వారం వద్ద ఇరుపక్కల ఐదేళ్ల కిందట పచ్చని చెట్లను నాటారు. అవి ఏపుగా పెరిగి కార్యాలయానికి శోభితం కలిగించాయి. కానీ నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ముఖద్వారం పక్కనున్న చెట్లను నరికి పక్కన పారేశారు. కార్యాలయాల్లో ఎన్నో రకాల అడవి జాతులతో పాటు వివిధ చెట్లను పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం కింద నాటారు. చెట్లను మాత్రమే నరికివేసి పక్కన పారేయాలని ఆలోచన రావడంతో సిబ్బందితో చెట్లను నరికి వేయించారు. ఇదేమిటని చూపరులు అవాక్కవుతున్నారు. ఈ కార్యాలయ నిర్వహణ ఎలా ఉందోనని ఇదే నిదర్శనం అని చెప్పవచ్చు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ సత్యపు మాటలు మాట్లాడుతూ ఉన్నతాధికారులను ప్రజాప్రతినిధులను బుట్టల వేసుకుంటారు తప్ప చేసేదే లేదు. ఈ చెట్లను నరికి వేయడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పచ్చదనాన్ని కాపాడే అధికారి చెట్లను నరికి వేస్తే తప్పు లేదా అని ప్రశ్నిస్తూ ఉన్నారు. పచ్చదనాన్నిచ్చే చెట్లను నరికి వేయడం పట్ల కార్యాలయానికి వచ్చే ప్రజలు అవాక్కవుతున్నారు. ఇదేనా పచ్చదనాన్ని కాపాడాల్సిన అధికారులు నరికి వేయటం ఏమిటని వాపోతున్నారు.



కంకర తేలి అధ్వాన్నంగా మారిన లింగంపల్లి రోడ్డు

అధ్వానంగా లింగంపల్లి, జప్తి జానకంపల్లి రోడ్లు

• కంకర తేలి, గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అవస్థలు

నాగిరెడ్డిపేట, మే 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగంపల్లి - వెంకంపల్లి, జప్తి జాన్కంపల్లి-బోల్లారం గ్రామాల మధ్యలో ఉన్న రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్డు పైన గుంతలు ఏర్పడి, కంకర తేలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం వేసిన లింగంపల్లి-వెంకంపల్లి, జప్తి జాన్కంపల్లి - బోల్లారం గ్రామాల మధ్య గల తా రు రోడ్లకు మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రస్తుతం ఈ తారు రోడ్లు అధ్వానంగా మారాయి. లింగంపల్లి, తాండూర్ వెంకపల్లి, జప్తీ జానకంపల్లి, బోల్లారం తదితర గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండా నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ తారు రోడ్డు పైన కంకర తేలి, గుంతలు ఏర్పడంతో ఈ రోడ్ల పైన ప్రయాణించాలంటే వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్ల పైన కాలి నడకన వెల్లలేని పరిస్థితి దాపురించిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామీణ తారు రోడ్లకు సంవత్సరాల తరబడి ప్రభుత్వం మరమ్మతులు చేపట్టకపోవడంతో గ్రామీణ ప్రజలు ఈ అధ్వానపు రోడ్ల పైన ప్రయాణించాలంటేనే తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ తారు రోడ్ల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో, గ్రామీణ రోడ్లకు మరమ్మత్తులు జరగక ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. రోడ్ల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వెంటనే రోడ్లను బాగు పరచాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపైన గుంతలు ఏర్పడిన జప్తి జాన్కంపల్లి రోడ్డు

మృత్యువుకు పిలుపులు.. ఆ జాతీయ రహదారులు

• అజాగ్రత్త, అతివేగంతో హరీ అంటున్న ప్రాణాలు

• రోడ్లపై వాహనాలు నిలపడంతో ప్రమాదాలు



జక్రాన్‌పల్లి వద్ద కాల్వ బ్రిడ్జిని ఢీకొట్టిన కారు (ఫైల్)



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

ఆర్మూర్‌రూరల్, మే 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులు రోడ్డు ప్రమాదాలతో మృత్యువుకు పిలుపులుగా మారుతున్నాయి. అతివేగం, నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. జాతీయ రహదారులపై నిత్యం ఏదో ఒక ప్రమాదం సంభవించి విలువైన ప్రాణాలు పోతున్నాయి. ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతీ రోజు ఏదోఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయి. జిల్లాలో ఆర్మూర్ మండలం చేపూర్, వేల్పూర్ మండలం లక్కోర, కమ్మర్‌పల్లి మండలం గండిహనుమాన్, నగర శివారులోని దాస్ నగర్, చిన్నాపూర్ గండివద్ద మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో వాహనదారులు అతివేగంగా వాహనాలు నడపడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. జిల్లాలోని ఇందల్వాయి మండలం చాంద్రాయన్‌పల్లి నుంచి మెండోర మండలంలోని దూదిగాం వరకు 44వ జాతీయ రహదారిపై ప్రతీరోజు వేలాది వాహనాలు అతివేగంగా వెళ్లడం, మూలమలుపులను గమనించకపోవడంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే జాతీయ రహదారిపై జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ శివారులో ఇటీవల కారు కెనల్ బ్రిడ్జిని ఢీకొట్టడంతో నిర్మల్‌కు చెందిన ఇద్దరు అక్కాచెల్లెలు మృత్యువాత పడ్డారు. వీరు ఎంసెట్ పరీక్ష రాసి తిరిగి ఇంటికి వస్తుండగా డ్రైవర్ నిద్రమత్తు కారణంగా ప్రమాదం జరిగింది. గతంలో జక్రాన్‌పల్లి శివారులో ఆగివున్న లారీని బైక్ ఢీ కొట్టడంతో నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలానికి చెందిన భార్యభర్తలు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఆర్మూర్ మండలం చేపూర్ శివారులో 63వ జాతీయ రహదారిపై డీసీఎం బైక్‌ను ఢీకొట్టడంతో ఆర్మూర్‌కు చెందిన అన్నా దమ్ములు మృతిచెందారు. అదేవిధంగా గతంలో బుస్సాపూర్ వద్ద బైక్ కంటైనర్‌ను ఢీకొట్టడంతో పెర్కిట్‌కు చెందిన ఇద్దరు యువకులు మృత్యువాతపడ్డారు. ముప్కాల్ శివారులో కారు డివైడర్‌ను ఢీకొట్టి పల్టీకొట్టిన ఘటనలో హైదరాబాద్‌కు చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు. గతంలో తెల్లవారు జామున లారీ కంటైనర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు అక్క డికక్కడే మృతి చెందారు. వేంపల్లి శివారు నుంచి ముప్కాల్ వరకు రోడ్డు ఎత్తుతగ్గి ఉండడంతో పాటు మూల మలుపు ప్రమాదకరంగా ఉండడంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలలో యువకులే మృతి చెందడం బాధాకరం. అదేవిధంగా 63వ జాతీయ రహదారిపై కూడా తరచు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ పలువురు యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. వేల్పూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారుకు మంటలు అంటుకొని మెట్‌పల్లికి చెందిన ఇద్దరు యువకులు కారులోనే సజీవ దహనమయ్యారు. లక్కోర వద్ద బస్సు, ఆటోను ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ఉన్న ఇద్దరు మృతిచెందారు. కారు, బైక్ ఢీకొన్న మరో ఘటనలో తొరికొండకు చెందిన ఇద్దరు యువకులు మృత్యువాతపడ్డారు. చేపూర్ శివారులో గతంలో కారు డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో మిర్దాపల్లికి చెందిన ఇదరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

వాహనదారులకు అవగాహన కల్పించాలి

వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించాల్సి ఉంది. జాతీయ రహదారులపై ఇంటర్ సెక్టర్, స్పీడ్‌గన్‌లను ఏర్పాటు చేసి అతివేగంగా వెళ్లే వాహనాలకు జరిమానాలు విధిస్తున్నప్పటికి వాహనదారులలో మార్పు రావడం లేదు. జాతీయ రహదారులపై మూలమలుపుల వద్ద సరైన సూచికలు ఏర్పాటు చేయకపోవడం వాహనదారులు నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లాలో జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హైవే అథారిటి అధికారులు గతంలో సర్వే నిర్వహించారు. బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి. పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం ఆ తర్వాత మర్చిపోవడం సాధారణంగా మారింది. హైవేలపై ప్రయాణించే వాహనాలకు వేగాన్ని నియంత్రించడంతో పాటు వాహనాలు నడిపేవారికి పూర్తిస్థాయిలో రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తే కొంతవరకైనా ప్రమాదాలను తగ్గించవచ్చు.

అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో ప్రమాదాలు

వాహనదారులు అతివేగం, అజాగ్రత్తతో వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అంతేకాకుండా మద్యం తాగి వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువవుతుంది. జాతీయరహదారులపై వాహనాలను నిలపడంలో లారీల డ్రైవర్‌లకు గాని, ప్రైవేటు వాహనదారులకు గాని కనీసం అవగాహన లేకపోవడంతో రోడ్డుపైనే ఇష్టారాజ్యంగా వాహనాలు నిలపడం వల్ల వేగంగా వచ్చిన వాహనాలు వాటిని గమనించకుండా ఢీకొని మరణాలు సంభవిస్తున్నాయి. పోలీసులు సరైన సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తే ప్రమాదాలను కొంతవరకైనా నివారించవచ్చు.

భిక్కనూరు అంబేద్కర్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న దృశ్యం

భిక్కనూరు, మే 17(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబాసి భానుప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల అఖీల్, ఉపాధ్యక్షుడిగా తాటికొండ స్వామి, పెరుముల ఎల్లేష్, రామిండ్ల వినయ్, కోశాధికారిగా జంగం రాజశేఖర్, సహాయ కార్యదర్శులుగా ధ్యాగ కృష్ణ, తాటికొండ నవీన్, కోటాని ప్రభాస్, సంయుక్త కార్యదర్శులు గోసు స్వామి, గోసు రాజు, సలహాదారులుగా జంగం ప్రభాకర్, రామిండ్ల రాజ్‌కుమార్, దుబాసి శ్రీకాంత్, పెరుముల ఉదయ్ ఎన్నికయ్యారు.

'రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి'



కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఉమాలత

రామారెడ్డి, మే 18 (ఆంధ్రజ్యోతి): రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రామారెడ్డి తహసీల్దార్ ఉమాలత పేర్కొన్నారు. రామారెడ్డి మండలం అన్నారం, మద్దికుంట, మోషంపూర్, గిద్ద గ్రామాల్లో వరి ధాన్యం కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను అనుకూలంగా ఉన్నాయని సకాలంలో డబ్బులు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రవికాంత్, రాజకీయ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు



భవానిపేటలో బ్లాసింగ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

లింగంపేట, మే 18 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామ శివారులో దర్శనం సిద్దిరాములు తన పంట చేనులో భూమిని చదును చేస్తుండగా బండరాళ్లు రావడంతో వాటిని బ్లాసింగ్ చేసేందుకు అనుమతి తీసుకోకుండా నిషేధిత బ్లాసింగ్ మందుగుండు సామగ్రితో బ్లాస్టింగ్ చేయడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌రావు తెలిపారు. పంట చేనులో బ్లాస్టింగ్ చేయగా గ్రామంలోని కొన్ని ఇండ్లు ధ్వంసమయ్యాయని, వాటితో పాటు ఒక బైక్, ఒక కారు సైతం బ్లాస్టింగ్ ద్వారా పెద్ద పెద్ద బండరాళ్లు ఎగిరి వచ్చి పడడంతో ఇండ్లు, బైక్ కారు ధ్వంసమయ్యాయని గ్రామస్తులు పోలీసులకు పిర్యాదు చేయడంతో ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి బ్లాసింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వివాహ వేడుకలకు హాజరైన నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మాచాపూర్(పెద్దారెడ్డి) గ్రామానికి చెందిన సంగాగౌడ్ కూతరు వివాహవేడుకకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోజన తాంబులాలు స్వీకరించి నవదంపతుల దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉషాగౌడ్, నాయకులు నరేష్, సాయిబాబు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'సొంతింటి కల నేరవేరుతోంది'

సదాశివనగర్, మే 17(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కృషి వల్లనే మండలంలోని పేదోడి సొంతింటి కల సాకారమవుతుందని మాజీ వైస్ఎంపీపీ, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య అన్నారు. మండలకేంద్రంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే అనుమతితో మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తానని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ఎమ్మెల్యే మండలంలోని అన్నిగ్రామాల్లో పేదలకు మొదటి విడతలో 337 గృహాలను మంజూరు చేయించారన్నారు. లబ్ధిదారులు నాణ్యమైన ఇల్లును నిర్మించుకోవాలని తెలిపారు. విడతల వారీగా ఇళ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వడ్ల రాజేందర్, బాలరాజు, సాయిలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

పోలీసుస్టేషన్ మెట్లక్కని ర్యాగట్లపల్లి గ్రామం



ర్యాగట్లపల్లి గ్రామం

- పోలీసుస్టేషన్‌లో ఒక్కకేసు లేని గ్రామంగా అవతరణ
- సుప్రీంకోర్టు అభినందనలు
- గ్రామస్తులంతా ఐక్యమత్యంగా ముందుకు
- చిన్న, పెద్ద సమస్య అయిన గ్రామంలో పరిష్కారం

భిక్కనూరు, మే 18(ఆంధ్రజ్యోతి): ఏదో ఒక సందర్భంలో కానీ తప్పని పరిస్థితుల్లో కానీ ఏ గ్రామంలోని ప్రజలైనా పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కడం సహజం. గ్రామాల్లో అన్నదమ్ముల గొడవనో, వ్యవసాయ పొలం వద్ద గట్టు గొడవనో, ఇంకా ఏ ఇతర సమస్య అయిన పోలీసుస్టేషన్‌కు వెళ్లి సదరు వ్యక్తులపై బాధితులు పిర్యాదు చేస్తారు. కానీ ఆ గ్రామంలో మాత్రం ఎలాంటి గొడవైనా, సమస్య వచ్చిన గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకుంటారు కానీ అస్సలు పోలీసుస్టేషన్ మెట్లెక్కరు. అదే కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామం. ఈ గ్రామానికి సంబంధించి ఒక్క కేసు కాదు కదా ఒక్క పిర్యాదు కూడా లేదంటే అతిశయోక్తి కాదు. ఎలాంటి సమస్య అయిన గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో పరిష్క రించుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో ఏ కులమైనా, యువకులైనా, మహి ళలైనా పెద్దమనుషులు చెప్పిన విధంగా నడు చుకోవడమే కాకుండా కులమతాలకు అతీతం గా కలిసిమెలిసి ఐక్యంగా జీవిస్తారు. మిగితా గ్రామాల మాదిరిగానే ఈ గ్రామంలో సైతం అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు ఉన్న కేవలం ఎన్నికల సమ యంలోనే రాజకీ యాలు, ప్రచారాలు. ఎన్నికలు ముగియగానే అంతా ఒక్కటిగా గ్రామా భివృద్ధికి పెద్దలు సూచించిన విధంగా ముందుకు సాగుతారు. భిక్కనూరు మండలంలోని ర్యాగట పల్లి గ్రామాన్ని ఆగష్టు 15 2022న అప్పటి జిల్లా న్యాయాధికారి శ్రీదేవి పోలీసుస్టేషన్‌లో ఒక్క కేసు లేని గ్రామంగా ప్రకటించారు. గ్రామంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామానికి ఒక ప్రశం సా పత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇప్పటీవరకు ఈ గ్రామంలోని ఏ ఒక్కరైనా పోలీసుస్టేషన్ ఎక్కిన పరిస్థితి లేదు. ఇప్పటీవరకు పోలీసు స్టేషన్‌లో ఒక్క కేసు కూడా లేని మండలం లోని ర్యాగట్లపల్లి గ్రామానికి సుప్రీంకోర్టు అభినందనలు తెలియజేసినట్లు గ్రామస్థులు తెలిపారు. సుప్రీకోర్టు ఆదేశాల మేరకు గత శనివారం సీనియర్ సివిల్ న్యాయాధికారి టీ.నాగరాణి ర్యాగట్లపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామాభివృద్ధికి గ్రామస్థులంతా ఐక్యంగా ముందుకు సాగడంపట్ల గ్రామస్థులను జిల్లా న్యాయాధికారి అభినందించారు. గ్రామస్థులంతా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

● చిన్న, పెద్ద సమస్య అయిన గ్రామంలో పరిష్కారం..

మిగితా గ్రామాలకు ర్యాగట్లపల్లి గ్రామం ఆదర్శం.. గ్రామంలో నెలకొన్న చిన్న సమస్య అయిన, పెద్ద సమస్య అయిన గ్రామస్థులంతా గ్రామంలోనే పరిష్కరించుకుంటారు. ఉదాహరణకు గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఏమైనా సమస్య తలెత్తితే గ్రామంలోని పెద్దమనుషులు వారిని గ్రామచౌరస్తా వద్దకు వారిరువురిని పిలిచి ఇరువురి వాదనలు సామరస్యంగా విని ఇద్దరికి సమన్యాయం చేస్తారు. పెద్దమనుషులు చెప్పిన తీర్పుకు ఇరువురు అంగీకరించడంతో వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఇలా గ్రామంలో ఎలాంటి సమస్యైనా గ్రామంలో పరిష్కరించుకుంటారే తప్పా గ్రామస్థులను కాదని పోలీసుస్టేషన్ మెట్లు మాత్రం ఎక్కరు. గ్రామంలో పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా ఐక్యంగా ఉండటమే కాకుండా గ్రామాభివృద్ధికి ఒకే మాటపై ఉండి ముందుకు సాగుతారు.

● కూరగాయలు, వరి ప్రధాన పంటలు...

ర్యాగట్లపల్లి గ్రామం పూర్తిగా వ్యవసాయాధారిత గ్రామం. ఈ గ్రామంలో ఎక్కువగా కూరగాయలు, వరి పంటను సాగు చేస్తారు. ఈ గ్రామంలో పండిన కూరగాయలకు భిక్కనూరు, దోమకొండ, మెదక్ జిల్లా రామాయంపేట, కామారెడ్డి మార్కెట్లలో చాలా డిమాండ్ ఉంటుంది. ఎక్కువగా టమాట, మిర్చి, బెండ, దోస, వంకాయ, బీరకాయలకు పెట్టింది పేరు. వ్యవసాయం మీద ఆధార పడిన గ్రామమైన గ్రామంలోని చాలామంది వారి పిల్లలను ఉన్నత చదువులను చదివి స్తున్నారు. పెద్దల గీసిన గీతను జవదాట కుండా పెద్దలు చూపిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ర్యాగట్లపల్లి గ్రామం ఆదర్శం

● నంద రమేష్, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

లిటిగేషన్ ఫ్రీ గ్రామంగా కొనసాగుతున్న భిక్కనూరు మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామం మిగితా గ్రామాలకు ఆదర్శం. గ్రామా ల్లో చిన్నచిన్న సమస్యలను, గొడవలను పెద్దవిగా చేసుకుని పోలీసుస్టేషన్, కోర్టు మెట్లు ఎక్కకుండా ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలి. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామంలో పెద్దలను గౌరవిస్తూ గ్రామా భివృద్ధిలో బాగస్వా ములు కావాలి. ర్యాగట్లపల్లి గ్రామంలో చాలా సంవ త్సరాలుగా ఒక్క కేసు కూడా పోలీసుస్టేషన్‌లో నమో దు కాకపోవడం అభినందనీయం. గ్రామస్థులు ఇదే పంథాను మున్ముందు కొనసాగించాలి.

ర్యాగట్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

● గజ్జెల భిక్షపతి, సీనియర్ న్యాయవాది

గత కొన్ని సంవత్సరాలుగా పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కని ర్యాగట్లపల్లి గ్రామాన్ని ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలి. వ్యవసాయాధారిత గ్రామంలో ఐక్యమత్యంతో ఏ చిన్న సమస్య అయిన గ్రామంలో పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవడం అభినందనీయం. గ్రామస్థులంతా చిన్న,పెద్ద తేడా లేకుండా ఐక్యంగా ముందుకు సాగుతూ మిగితా చాలా గ్రామాలకు ఆదర్శంగా ఉండటం ప్రతిఒక్కరు అభినందించాల్సిన విషయం.

ఎలాంటి సమస్య అయినా వారే పరిష్కరించుకుంటారు

● సౌజన్య, గ్రామ కార్యదర్శి

గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ఇప్పటీవరకు తన దృష్టికి తీసుకురాలేదు. వారే పెద్దల సమక్షంలో పరిష్కరించుకుంటారు. ప్రతిఒక్కరు ఐక్యంగా ఉండటమే కాకుండా గ్రామాభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తారు. ఈ గ్రామానికి కార్యదర్శిగా ఉండటం అదృష్టంగా బావిస్తున్నా.

ఐకేపీ కొనుగోలు కేంద్రాల పరిశీలన



పరిశీలిస్తున్న అధికారులు

దోమకొండ, మే 18(ఆంధ్రజ్యోతి):మండలంలోని లింగుపల్లి, అంచనూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ సందర్శించారు. సెంటర్ల నందు తేమ శాతంను పరిశీలించి తొందరగా కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షం నుంచి ఇబ్బందులను రాకుండా కుప్పల చుట్టూ కాలువలు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్‌లతో కప్పిఉంచాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం రమేష్‌బాబు, ఏపీఎం రాజు, సీసీ ప్రవీణ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రామారెడ్డి, మే 18 (ఆంధ్రజ్యోతి): దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని ఆదివారం ఒక ప్రకటనలో రామారెడ్డి మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. లబ్ధిదారులు అధైర్య పడవద్దని, దశలవారీగా పంపిణీ జరుగుతుందని, ఎక్కడైనా అక్రమాలు జరిగితే వెంటనే అధికార దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఇండ్లు లేక, అద్దెకు ఉన్న వారికి, పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు రాకపోతే తమ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఎన్నికల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూల్చిన ఇండ్లతోపాటు, ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందజేస్తే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంటుందని తెలిపారు. 10 సంవత్సరాలు పక్కాగా పేద ప్రజలకు ఇండ్లు అందించని ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా, సంక్షేమ పథకాలపై రాజకీయం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, సూచనలు, సలహాలు ఇస్తూ తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రతిపక్షానికి సూచించారు.

పొందుర్తిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రాజంపేట, మే 18(ఆంధ్రజ్యోతి):రాజంపేట మండలంలోని పొందుర్తి గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కీర్తిశేషులు గోవిందపురం దయానంద్ జ్ఞాపకార్థంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంట్లో 30 టీంలు వచ్చే నెల 6 వ తేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో బండారి నరేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, గంగారెడ్డి, దేవిరెడ్డి పాల్గొన్నారు.

పోసానిపేట్‌లో విగ్రహాల ఊరేగింపు



విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

రామారెడ్డి, మే 18 (ఆంధ్రజ్యోతి): పోసానిపేట్ గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన గుళ్లలో ప్రతిష్ఠించే నూతన విగ్రహాలను గ్రామ వీధుల్లో ఊరేగింపు చేశారు. గ్రామ ప్రజలు వివిధ సంఘాలు వివిధ కులాల అన్ని రాజకీయ పార్టీ నాయకులు వీడిసి ఆధ్వర్యంలో వీడిసి అధ్యక్షులు సాయిలు, బండి నరసింహులు, కుర్మరాజు, రామారెడ్డి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామల శీలాసాగర్, గ్రామ మాజీ సర్పంచ్, గీరెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు నారెడ్డి రాజిరెడ్డి, గీరెడ్డి కృష్ణారెడ్డి, పోతుల రాజేందర్ రెడ్డి, శివరాజ్ రామ్ రెడ్డి, వడ్డే తిమ్మయ్య, చాకలీ సాయిలు, పోతరాజులు తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన్న నాయకులు

కామారెడ్డి,మే18(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టికా చేందిన్న పలు కార్యకర్తల వివాహ శుభకార్యలకు ఆ పార్టి రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలీయస్ హజరై షబీర్ అలీ తరుపున ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్‌మెన్ చంద్రకాత్ రెడ్డి,నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి,గూడెం శ్రినివాస్ రెడ్డి,సందీప్,శ్రీనివాస్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మద్నూర్, మే 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంతాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మద్నూర్ ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న స్థావరంపై రైడ్ నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి వద్ద నుంచి రూ.5,640, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్‌కొండ తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో పేకాటను అరికట్టడానికి గ్రామీణులు సమాచారం మద్నూర్ పోలీసులకు ఇవ్వాలని ఎస్సై కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పేకాట ఆడుతూ కొందరు తమ ఇళ్ళను, భూములను పోగొట్టుకుని రోడ్డుపైకి వస్తున్నారని, పేకాట అరికట్టడానికి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కొచ్చెరి మైసమ్మ అమ్మవారు

నసురుల్లాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహా పంక్తి భోజనాలు చేశారు. భకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

నాగిరెడ్డిపేటలో ధాన్యం కొనుగోళ్లు

నాగిరెడ్డిపేట, మే 18 (ఆంధ్రజ్యోతి): మండలంలో వరిధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. మండలంలో వారం రోజుల్లోపు ధాన్యం కొనుగోలు పూర్తికానుంది. మండలంలోని వివిధ గ్రామాలలో ఐకేపీ, సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 24 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 4088 మంది రైతుల నుంచి రెండు లక్షల 29 వేల 549 క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. తాండూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏడు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1851 మంది రైతుల నుంచి 1,03,569 క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సొసైటీ సీఈవో మురళీ తెలిపారు. మాల్తుమ్మెద సొసైటీ ఆధ్వర్యంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1187 మంది రైతుల నుంచి 61,740 క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సీఈవో సందీప్ తెలిపారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1050 మంది రైతుల నుంచి 64,240 క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఐకేపీ ఏపీఎం జగదీష్‌కుమార్ తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మండలంలో వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తి కానుంది.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నిజాంసాగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ఉమ్మడి మండలాల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ షిండే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాజు మండలంలోని గోర్గల్ మహమ్మద్ నగర్ మంగళూరు బాచుపల్లి గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలతో పాటు పలు శుభ కార్యాలలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ జ్యోతి దుర్గారెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, మాజీ మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు గైన విట్టల్, విండో అధ్యక్షులు వాజీదల్లి మాజీ సర్పంచులు అంజయ్య రమేష్ గౌడ్, మొత్కుల సంగమేశ్వర్ గౌడ్, నాయకులు మేకల విజయ్ కుమార్ బాబు, సేట్ శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

బాన్సువాడటౌన్ , మే 18 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో ఆదివారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మూడు నెలలకొకసారి రక్తం దానం చేయడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో తుల శ్రీనివాస్ , పర్వయ్య , శివశంకర్ , పవన్ , ఆనంద్ , శ్రీనివాస్ , రఘు తదితరులున్నారు.

నేడు శ్రీ హనుమాన్ సాయి ఆలయ వార్షికోత్సవం

బాన్సువాడటౌన్ , మే 18 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు కట్టపై గల శ్రీ హనుమాన్ సాయి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు , అలంకరణ , హారతి , అన్నప్రసాద వితరణ , సల్లకీ సేవ తదితర కార్యక్రమాలుంటాయని, రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారు , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి , ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌లతో పాటు ప్రముఖులు విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

25న ఆర్యక్షత్రియ ప్రతిభా పురస్కారాలు

సదాశివనగర్, మే 17(ఆంధ్రజ్యోతి): ఆర్యక్షత్రియ వంశంలో యువతలో స్ఫూర్తిని నింపడానికి ఈ నెల 25న ప్రతిభా పురస్కారాలను అందజేయడం రుగుతుందని ఆర్యక్షత్రియ టీచర్స్ సొసైటీ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవతరగతిలో 500ల మార్కులు ఆపైగా సాధించిన వారికి, ఇంటర్‌లో 900మార్కులు ఆపైగా మార్కులు, ఇంజనీరింగ్‌లో పదివేల ర్యాంకు ఆపైన ర్యాంకులు సాధించిన వారికి, మెడిసిన్, జెఈఈ, ఐఐటీ, టీజీఈఏపీసీఈటీ, ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి ఈ పురస్కారాలను అందజేయ్యడం జరుగుతుందన్నారు. ఇందుకు ఈ నెల 22వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

డ్వాక్రా సంఘ భవనం నిర్మించేది ఎప్పుడు ?

- గతంలో రూ.10 లక్షల నిధులు మంజూరు
- అయినా ప్రారంభం కాని నిర్మాణ పనులు

బీర్కూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో డ్వాక్రా సంఘం భవనం నిర్మాణానికి గత ప్రభుత్వం 10 లక్షల నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరై మూడేళ్ల కావస్తున్నా ఇప్పటి వరకు భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. దీంతో డ్వాక్రా సంఘాల సమావేశాలు నిర్వహించుకోడానికి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంఘం భవనం లేక మహిళలు బీర్కూర్‌లో ఒక చిన్న గది అద్దెకు తీసుకున్నారు. అందులోనే సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. గత 15 ఏళ్లుగా మహిళలు పక్కా భవనం కోసం ఎదురుచూస్తున్నారు. మాజీ స్పీకర్, ప్రస్తుత ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి గత ప్రభుత్వ హాయంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. గత ప్రభుత్వం 2022లో 10 లక్షల నిధులు మంజూరు చేసింది. గ్రామపెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అంద రూ కలిసి గ్రామ చావిడి వద్ద భవన నిర్మాణానికి స్థలం కూడా కేటాయిం చారు. ఆ స్థలాన్ని చదును చేయిం చారు. ఈ పనికి సంభందించి కాంట్రా క్టర్ అగ్రిమెంట్ కూడా చేసుకున్నారు. కారణాలు ఏవో తెలియవు కానీ పనులు ప్రారంభిం చలేదు. అంతలోనే ప్రభుత్వం మారింది. ఇక చెప్పేది ఏముంది భవన నిర్మాణ పనుల వ్యవ హారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. బీర్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆరు గ్రామ సంఘాలు, 168 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.

ఇందు లో మొత్తం 1750 సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం వీళ్ళందరూ అద్దె భవనంలో సమావే శాలు నిర్వహించుకుంటున్నారు. ప్రభుత్వ పథకాల పై శిక్షణలు, అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చుకుం టున్నారు. పాలకులు వెంటనే స్పందించి డ్వాక్రా భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని మహిళలు కోరుతున్నారు.



బీర్కూర్‌లో డ్వాక్రాసంఘ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం ఇదే

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

